# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 01-12-2015**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడానికి తాను త్వరలోనే జిల్లాల పర్యటన చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు వెల్లడించారు. ఒక్కో జిల్లాలో ఓ వారం పాటు ఉండి, నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తానన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మంచినీటి ప్రాజెక్టులు, రహదారులు, వంతెనలు తదితర నిర్మాణాలను స్వయంగా పరిశీలిస్తానన్నారు. స్థానికంగా ఉండే ఇతర సమస్యలను కూడా గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధమయ్యాయని, ఇక వాటిని వేగంగా అమలు చేయడమే మిగిలి ఉందని సిఎం అన్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, వరంగల్ ఎన్నికల ఫలితాలతో ఆ విషయం మరోసారి స్పష్టమయిందని, వారి నమ్మకం నెలబెట్టేలా ప్రభుత్వం పనిచేయాలని, ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరానికి తగ్గట్టు స్పందించాలని ఆదిలాబాద్ జిల్లా సమీక్షా సమావేశంలో సిఎం అన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**